సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే పాలన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సంక్షేమ పథకాలను సచివాలయ వ్యవస్థ ద్వారా తమ ప్రభుత్వం ఇంటి వద్దకే పాలన అందిస్తుందని మంత్రి విశ్వరూప్ అన్నారు. చినగాడవిల్లి లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించిన చినగాడవిల్లి, పెదగాడవిల్లి గ్రామ సచివాలయాన్ని సోమవారం స్థానిక సర్పంచ్, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ ప్రారంభించారు. మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి సచివాలయ, వాలంటరీ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కు తుందన్నారు. కార్యక్రమంలో మంత్రి తనయుడు డాక్టర్ శ్రీకాంత్, పెదగాడవిల్లి సర్పంచ్ జి.వెంకట మహాలక్ష్మి, జెడ్పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, ఎంపిటిసి సభ్యులు వంగా గిరిజా కుమారి, నిమ్మకాయల రాము, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, తదితరులు పాల్గొన్నారు.

అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- స్పందనలో 209 అర్జీల స్వీరణ

ప్రజాశక్తి-అమలాపురం

జగనన్నకు చెబుదాం పోర్టల్ లో నమోదయ్యే ఫిర్యాదులపై ప్రత్యేక దష్టి సారించి అర్జీలకు నాణ్యత తో కూడిన సత్వర పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని స్పందన హాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ ఎం, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబులతో కలిసి అర్జీదారుల నుంచి 209 అర్జీలను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు అర్జీ ల ద్వారా తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఆయన పరిధి లోని వాటికి కలెక్టర్ తక్షణమే పరిష్కార మార్గం చూపగా .. మిగిలిన వాటిని పరిశీలించి పరిష్కారమయ్యే లా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ప్రత్యామ్నా యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు..జగనన్న కు చెబుదాం పోర్టల్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రికి నేరుగా ఫిర్యాదులు వెళుతున్నాయనే విషయాన్ని అధికారులు గుర్తించి గడువులోగా నాణ్యత తో కూడిన పరిష్కారాలు

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

చూపాలని ఆదేశించారు. జగన్నకు చెబుదాం పోర్టల్ ను ప్రతి రోజు ప్రతి శాఖ అధికారులు విధిగా పరిశీలించాలన్నారు. ఈ నెల 1 నుంచి 30 వరకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై కార్మిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ కు సంబందించిన పోస్టర్‌ను కార్మిక శాఖ అధికారుల తో కలిసి ఆవిష్కరించారు. చీలిక పెదవి, చీలిక అంగిలి సమస్యలకు కాకినాడ గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో క్లెఫ్ట్ కేర్ సంస్థ మిషన్ స్మైల్ ఆధ్వర్యంలో ఉచిత శస్త్ర చికిత్సలు అందించనున్నారని మిషన్స్ స్మైల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆశిష్ బెనర్జీ తెలిపారు. సోమవారం స్పందన కార్యక్రమంలో ఆయన జిల్లా కలెక్టర్ ను కలిశారు. అనంతరం డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి తో కలిసి అధికారులకు మిషన్స్ స్మైల్ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఎం.దుర్గారావు దొర, డిసిహెచ్ఎస్ పద్మశ్రీ రాణి, డిఆర్‌డిఎ పీడీ వి.శివశంకర్ ప్రసాద్, డ్వామా పీడీ ఎస్. మధుసూదన్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని జీవీ.సత్యవాణి, మార్కెటింగ్ శాఖ ఎడి కె.విశాలాక్షి, గ్రామ వార్డు సచివాలయల నోడల్ అధికారి భీమేశ్వర్, మత్స్య శాఖ జెడి షేక్ లాల్ మొహమ్మద్, ట్రాన్స్‌కో ఇఇ రవికుమార్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'స్పందన'

ఆలమూరు ప్రజా సమస్యల పరిష్కరమే లక్ష్యంగా స్పందన కార్యక్రమం ప్రతి సోమవారం జరుగుతుందని, ప్రజలు తప్పక వినియోగించుకోవాలని తహశీల్దార్ ఐ.పి.శెట్టి ఎంపిడిఒ కె.జాన్ లింకన్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వారి ఆధ్వర్యంలో జరిగిన స్పందన నిర్వహించగా రెండు దరఖాస్తులు మాత్రమే అందాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఎటువంటి సమస్య ఎదుర్కొంటున్న పరిష్కారం కోసం బాధితులు అర్జీతో వెంటనే సంప్రదించాలన్నారు. కొంతమంది దీర్ఘకాలికంగా సమస్యతో సతమతమవుతూ ఎవరికి చెప్పుకోవాలో తెలియక అవస్థలు పడుతుంటారని వారి కోసమే ఈ స్పందన కార్యక్రమం అన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, మండల పరిషత్ ఎఒ రామ స్వరూప్, హౌసింగ్ ఎఇ డి.శ్రీనివాస వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ స్థల సేకరణకు ఆమోదం

ప్రజాశక్తి-మండపేట

పట్టణంలో కొన్ని దశాబ్దాలుగా సమస్యగా మారిన డంపింగ్ యార్డుకోసం రూ.3.34 కోట్లతో అదనంగా స్థల సేకరణకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా పాల్గొన్నారు. ఎంఎల్‌సి తోట మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డు అనుకుని ఉన్న 2.75 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు 2011లో రూ.64 లక్షలు ఆర్‌డిఒ అకౌంటులో జమ చేసినట్లు తెలిపారు. తరువాత మార్కెట్ విలువ ప్రకారం అదనంగా మరో రూ.56లక్షలు జమచేశారు. స్థల యజమాని స్థల సేకరణ నిలుపుదల చేయాలంటూ హైకోర్టును ఆశ్రయించడంతో కోర్టు స్టే విధించిందని. అప్పటి నుంచి సేకరణ జరగలేదన్నారు. ఇటీవల స్థల యజమానితో తాను మాట్లాడి కోర్టులో వాజ్యాన్ని ఉపసంహరించేలా చేసినట్లు తెలిపారు. ప్రత్యేక

సమావేశంలో పాల్గొన్న ఎంఎల్‌సి తోట తదితరులు

పరిస్థితుల్లో ప్రస్తుత మార్కెట్ ప్రకారం రూ.3.34 కోట్లు చెల్లించేలా జిల్లా కలెక్టరు అనుమతి తీసుకున్నట్లు తెలిపారు. ఆర్‌డిఒ అక్కౌంటులో జమ చేసిన రూ.1.20 కోట్లకు అదనంగా మరో రూ.2.14కోట్లు చెల్లించేందుకు కౌన్సిల్ ఆమోదం తీసుకున్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యపరిష్కారం కానుందని స్థల యజమాని ఎక్కువ డిమాండ్ చేసినప్పటికి ఆయనకు నష్టం వాటిల్లకుండా చర్యలు చేపడతామని త్వరలో ఆ స్థలాన్ని మున్సిపాలిటి స్వాధీనం చేసుకుంటుందన్నారు. సమావేశంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి వర ప్రసాద్, కమిషనర్ టి. రామకుమార్, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో కాలనీలో సమస్యల పరిష్కారానికి డిమాండ్

ప్రజాశక్తి రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో కొత్తూరు టిడ్కో కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని ఆ కాలనీ వాసులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడ్కో కాలనీలో యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం, అధికారులు తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. కాలానికి కొత్తూరు కోళ్ల ఫారం అనుకుని ఉండడంతో తండోపతండాలుగా ఈగలు ఇళ్లపై చేస్తున్నాయన్నారు. ఆహార పదార్థాలు, కూరగాయలు మీద వాలడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నామన్నారు. తక్షణమేకొత్తూరు కోళ్ల ఫారం మూసి వేయాలని డిమాండ్ చేశారు. టిడ్కో కాలనికి రోడ్డు నిర్మాణంలేక ప్రమాదాలుజరుగుతున్నాయని. వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఆసుపత్రి, అంగన్ వాడి స్కూల్ ఏర్పాటు చేయాలని కోరారు. వద్ధులు, వికలాంగులు రేషన్, పింఛన్లు తీసుకోవడానికి రామచంద్రపురం రావడం భారంగా ఉందని. టిడ్కో కాలనీలో రేషన్, పింఛన్లు ఇక్కడే ఇవ్వాలన్నారు. భవనాలు లీకేజీలు ఉన్నాయని వర్షా కాలం లో ప్రభుత్వ అధికారులు స్పందించి లీకేజీలు

ధర్నా చేస్తున్న టిడ్కో కాలనీ వాసులు

సరి చేయాలని డిమాండ్ చేశారు. టిడ్కో కాలనీ వాసులు అప్పులను రాష్ట్ర ప్రభుత్వమే రద్దు చేయాలని, టిడ్కో కాలనిలో పేదలకు పట్టాలు ఉచితంగా ఇవ్వాలని కోరారు. అనంతరం ఆర్‌డిఒ సింధుకు వినతి పత్రం సమర్పించారు. కాలనీలో సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రజా సంఘాలకు, టిడ్కో కాలనీ వాసులకు ఆర్‌డిఒ హామీ ఇచ్చారని పిడిఎస్‌యు జిల్లా నాయకులు పి. సిద్ధు తెలిపారు. కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ ఐ ఎఫ్‌టియు కార్యదర్శి ఎం.రాజు, టి.శ్రీనివాస్‌రావు, రజనీ, ఎ.దేవి, కె.అనంతలక్ష్మి, బి.దుర్గ. వి.నాగలక్ష్మి, కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయనికి సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం మండలం సవరపాలెం గ్రామంలో అసంపూర్తిగా నిర్మాణమైన లైబ్రరీకి సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని గ్రామస్తుల కోరిక మేరకు పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి సోమవారం స్పందనలో జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్రకు వినతిపత్రం అందజేశారు. వివరాలుఇవి.. గత 50 సంవత్సలా నుంచి బ్రాంచ్ లైబ్రరీ ప్రభుత్వ జిల్లా గ్రంధాలయ సంస్థ నిర్మించిన పురాతన భవనంలో నడిచేది. ఇ భవనం పురాతనమై పాడైపోవుటవలన గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకొనగా "రాజా రామ్మోహన్ రావు ఫౌండేషన్" కలకత్తా వారు రూ.17,50,000 మంజూరు చేశారు. ఆ గ్రాంట్‌తో ఇప్పటి వరకు శ్లాబ్ వరకు పని పూర్తి అయినది. మిగిలిన పని పూర్తి కాలేదు. ఎపి డ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ ఫాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కాకినాడ వారు బ్యాలెన్స్ వర్క్‌కు రూ.10,00,000 అవుతుందని అంచనా వేవారు. ప్రస్తుతము ఈ లైబ్రరీ సవరప్పాలెంలో అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారు. సవరప్పాలెంలో అసంపూర్తిగా ఉన్న బ్రాంచ్ లైబ్రరీ భవన నిర్మాణాన్ని తమ అందుబాటులో వున్న నిధులతోగాని, ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధుల నుంచి గాని, వేదాంత సిఎస్ఆర్ నిధుల నుంచి గాని నిధులు మంజూరు చేయించాలని గ్రామస్తులు కోరారు.

రైల్వే రిజర్వేషన్ కౌంటర్‌ను మార్చవద్దని..

ఆన్‌లైన్‌లో టికెట్‌బుకింగ్ చేసుకోలేని వారు డైరెక్టుగా రైల్వే బుకింగ్ కౌంటర్లో టికెట్లు తీసుకుంటున్నారని ఎంఎల్‌సి ఐవి అన్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న అమలాపురంలో గత రెండు దశాబ్దాలుగా నడుస్తున్న ఈ కౌంటర్ ను పోస్ట్ ఆఫీస్ కు మార్చడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు. రైల్వే రిజర్వేషన్ కౌంటర్ యథావిధిగా అదే

జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేస్తున్న పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐవి

స్థానంలో కొనసాగించాలని సోమవారం స్పందనలో కలెక్టర్ హిమాన్షు శుక్లాకు ఎంఎల్‌సి ఐ వి వినతిపత్రం అందజేశారు. పోస్టాఫీసులో దీనికి సంబంధించి అదనపు సిబ్బందిని నియమించకపోవడం, ఉన్న సిబ్బందికి సరైన శిక్షణ ఇవ్వకుండా కౌంటర్‌ను నడపడం సరైనది కాదన్నారు. రైల్వే టికెట్ బుకింగ్ కౌంటర్ తరలింపుని నిలుపుదల చేసి యథాస్థానంలో నడిచేటట్లు జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలిలని ఎంఎల్‌సి ఐవి విజ్ఞప్తి చేశారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

బాలబాలాజీ నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి శాశ్వత అన్నదాన ట్రస్టుకు సోమవారం విరాళం అందజేశారు. మచిలీపట్నం వాసులు బైయిరెడ్డి నాంచారయ్య, నిర్మలాదేవి దంపతుల కుమారుడు హరి శివప్రసాద్ రమ్య శ్రీ, ఉమామహేశ్వరరావు, కమల స్మిత, కుటుంబ సభ్యులు కొట్టి శ్రీరంగ సాయి, సునీత దంపతులు వారి తల్లిదండ్రుల పెళ్లి రోజున ప్రతి ఏటా అన్నదాన నిర్వహించేందుకు రూ.40 వేల విరాళం అందజేశారు. ఆలయ ఇఒ డి.సాయిబాబు, ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, సభ్యులు, అర్చకులు దాత కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

మండపేటలో విద్యార్థుల ర్యాలీ

ప్రజాశక్తి-మండపేట

పట్టణ పరిధిలోని సంగమేశ్వర కాలనీ ఎంపిపి పాఠశాల్లో సోమవారం అంతర్జాతీయ బాల కార్మిక నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముత్యాల మాణిక్యాంబ, ఉపాధ్యయులు వెంకట శ్రీధర్, శేషారత్నంలు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.

కార్టూ'నిజం'

భవిష్యత్ కూడా పవర్ కట్ లాంటిదే నాయనా..!!!

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీ

రామచంద్రపురంలో మాట్లాడుతున్న మంత్రి వేణు గోపాలకృష్ణ

ప్రజాశక్తి-యంత్రాంగం

వైసిపి ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది జగనన్న విద్యాకానుక కిట్లను అందజేసింది. సోమవారం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యాకానుక కిట్లు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి ఉచితంగా బైలింగ్యువల్ పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్, కుట్టుకూలితో సహా మూడు జతల యూనిఫామ్ క్లాత్, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, బెల్టు, స్కూలు బ్యాగుతోపాటు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ(6-10 తరగతి పిల్లలకు), పిక్టోరియల్ డిక్షనరీ(1-5 తరగతి)తో కూడిన జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు.

అమలాపురం కార్పొరేట్ విద్యకు దీటుగా పాఠశాలల్లోని విద్యార్థులు పోటీ పడి ర్యాంకులు సాధించడం అభినందనీయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. జిల్లా స్థాయి జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని అమలాపురం హై స్కూల్ సెంటర్లోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పినిపే విశ్వరూప్, కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ జిల్లాలో 1,14,833 మంది విద్యార్థులకు రూ.27.77 కోట్ల విలువైన జగనన్న విద్యా కానుక కిట్లు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అమలాపురం హైస్కూల్ సెంటర్లోని జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ బాయ్స్ హై స్కూల్ కు పిల్లల తాగునీరు కోసం ఆర్వో ప్లాంటును ఏర్పరచాలని ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు మంత్రి జిల్లా కలెక్టర్ ను కోరగా 15 రోజులలోపు ఆర్ఒ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ స్కూల్స్ ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు అందించడం వలన విద్యార్థులు ప్రైవేటు స్కూల్ లతో పోటీపడి చదవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అనంతరం విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు పంపిణీ చేశారు. **రామచంద్రపురం** పేద విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం విద్యా కానుక కిట్లు అందజేస్తుందని రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ అన్నారు. మంత్రి పురపాలక సంఘ పరిధిలోని ఇక్కడగల ప్రభుత్వ పాఠశాలలో నాలుగో దఫా జగనన్న విద్య కానుకకిట్లను విద్యార్థులకుఅంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.2200 లు విలువ గల విద్యాకానుక కిట్‌ను అందించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలంటే చదువు ఒకటే మార్గమన్నారు. ఉన్నత ఆశయాలతో చదివే విద్యార్థుల కోసం గ్లోబల్ స్టూడెంట్లగా తీర్చిదిద్దే విధంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజవర్గంలో వివిధప్రభుత్వపాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు రూ.ఒక కోటి 84, 64,280 విలువ గల విద్యా కానుకకిట్లనుఅందించారు.ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపిపి అంబటి భవాని, పార్టీ నాయకులు వాడ్రేవు సాయి ప్రసాద్, అంబటి తుకారాం, పివివి.రమణ, సర్పంచులు యల్లమిల్లి సతీష్ కుమారి, కొత్తపల్లి అరుణ, అనిశెట్టి రామకష్ణ, వైస్ ఎంపిపి నరాల రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ సలట్ రాజు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని జెడ్‌పిటిసి సభ్యుడు బోనం సాయిబాబా అన్నారు. సోమవారం మండలంలోని ర్యాలీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో జగన్ విద్యా కానుక కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు 'జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఔట్ సోర్సింగ్ అసోసియేషన్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, ఎంఇఒ పి.వరప్రసాదరావు , తదితరులు పాల్గొన్నారు. **ఐ.పోలవరం** స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఐ.పోలవరం జెడ్‌పిటిసి సభ్యుడు ముదునూరి సతీష్ రాజు చేతుల మీదుగా జెవికె పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి మోర్త రాణి మిరియం జ్యోతి, గ్రామ సర్పంచ్ దంతులూరి వెంకట రాఘవ రాజు, ముమ్మిడివరం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విత్తనాల శ్రీనివాసరావు, ఎంఇఒ కాండ్రేగుల వెంకటేశ్వరరావు, పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎం వీధి సురేష్ బాబు గారు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రేవు సౌరెడ్డి, ఎంపిడిఒ డి.రాంబాబు, తహశీల్దార్ ఎల్.ఝాన్సీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు**మండలంలోని చెముడులంక ఎస్టిఎస్ఎన్‌ఎం ప్రభుత్వ పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను మండల వైసిపి కన్వీనర్, సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు పంపిణీ చేశారు. మండలంలో 49 పాఠశాలలకు గాను 4,418 విద్యార్థులలో 2,130 మంది బాలురు, 2,288 మంది బాలికలకు 8 రకాలతో కూడిన విద్యా

అమలాపురంలో విద్యాకానుక కిట్లు అందజేస్తున్న మంత్రి విశ్వరూప్, అధికారులు

కానుకలను ఆయా పాఠశాలల్లో తెరిచిన రోజే పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు సభ్యురాలు తోరాటి సీతామహాలక్ష్మి, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్, ఎంఇఒ డి.మురళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి చదువేనని ఆ ఆలోచనతోనే సిఎం జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. చినగాడవల్లిలో జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అందజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు, మంత్రి తనయుడు డాక్టర్ శ్రీకాంత్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమాం విద్యార్థులకు విద్యాకానుక కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ స్టేట్ సెక్రటరీ పెన్మత్స చిట్టిరాజు, నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, ఎంపిపి కోలా గంగాభవాని తదితరులు పాల్గొన్నారు. **అంబాజీపేట** హైస్కూల్లో ఎంఇఒ జె.కనకదుర్గ అధ్యక్షతన జరిగిన కార్యక్రంలో జగనన్న విద్యా కానుక కిట్ల ను ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు బూడిద వరలక్ష్మిలు పంపిణీ చేశారు. హైస్కూల్ హెచ్‌ఎం మోకా ప్రకాష్, సర్పంచ్ నాగబత్తుల శాంతకుమారి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్ తదితరులు పాల్గొన్నారు. **అయినవిల్లి** సిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు పంపిణీ చేశారు. ఎంఇఒ జెవి.కనకదుర్గ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, సర్పంచ్ కుడుపూడి శాంతావతి, మాగం సర్పంచ్ కాశి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **కాట్రేనికోన** మండల పరిధిలోని కాట్రేనికోన, చెయ్యేరు,కందికుప్ప,పల్లం,గచ్చకాయల పోర జిల్లా పరిషత్ హై స్కూల్ లలో జగనన్న విద్యా కానుక కిట్లు లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి పాలెపు లక్ష్మీ ధర్మారావు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. **కొత్తపేట** అవిడి గ్రామం చప్పిడివారి పాలెం స్కూల్ నందు జగనన్న విద్యా కానుక కార్యక్రమం స్కూల్ ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అప్పన్నపల్లిలో కొబ్బరికాయలతో మొక్కులు

వారాహి యాత్ర విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఈనెల 14న ప్రారంభమయ్యే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ అప్పనపల్లి బాల బాలాజీ స్వామి సన్నిధిలో మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం 116 కొబ్బరి కాయలు కొట్టారు. ఈనెల 21, 22 తేదీలలో పి.గన్నవరం నియోజకవర్గంలో జరగబోయే రోడ్ షో అనంతరం పి.గన్నవరంలో మూడు రోడ్ల జంక్షన్ లో జరుగు సభ విజయవంతం కావాలని పవన్ గోత్రనామాలతో సంకల్ప హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ బాల తాతకాపు, కొమ్ముల మాధవరావు, కంకిపాటి నరసింహారావు, జాలెం శ్రీనివాస్‌రాజా, కొమ్ముల జంగమయ్య, కొండలరావు, మామిడిశెట్టి శివరామ ప్రసాద్ పోతు కాశి తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం

ప్రజాశక్తి-కాట్రేనికోన

జనసేన పార్టీ మండల స్థాయి విస్తత స్థాయి సమావేశం కందికుప్ప గ్రామం లో నూకల దుర్గ బాబు స్వగహంలో సోమవారాం నిర్వహించారు. ఈనెల 14న అన్నవరం నుంచి మొదలయ్యే పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఈనెల 20న ముమ్మిడివరం నియోజకవర్గంలో జరిగే వారాహి యాత్ర, భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర పిఎసి సభ్యులు ముమ్మిడివరం నియోజకవర్గం ఇంచార్జ్ పితాని బాలకష్ణ విచ్చేసి మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన పార్త్ర మండల అధ్యక్షులు మోక బాల ప్రసాద్ ,ఉపాధ్యక్షులు కాయల బలరాం, నూకల దుర్గ బాబు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని నెలపర్తిపాడు గ్రామం లో నూతనంగా నిర్మించే భవనానికి మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని సోమవారం భూమి పూజ చేశారు. ఇక్కడ టిటిడి ఆధ్వర్యంలో రూ.10 లక్షలతో గోగులమ్మ ఆలయాన్ని నిర్మిస్తారు. గ్రామస్తులు అంతా సమిష్టి కషితో ఆలయాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపిపి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు శీలం రమణ, అంబటి తుకారాం, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తాగునీటి ఇబ్బందులపై కమిషనర్‌కు వినతి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం మున్సిపాలిటీలో గల పలు వార్డుల్లో మంచి నీరు కోసం ఇబ్బందిపడుతున్నారని ఈ విషయంపై ఎన్నిసార్లు కౌన్సిల్ సమావేశం లో చెప్పినా పట్టించుకునే నాథుడే లేడని 6వ వార్డు కౌన్సిలర్ పిండి అమరావతి అన్నారు. ఈ విషయాలు వివరిస్తూ మున్సిపల్ కమిషనర్ నాయుడుకు వినతిపత్రం అందించారు. మోటార్స్ కాలిపోయి పదిహేను రోజులు అయినా రిపేర్ చేయించలేని స్థితిలో అమలాపురం మున్సిపాలిటీ ఉందన్నారు. కనీసం ట్యాంకర్లు ద్వార కూడా మంచినీరు పంపిణీ చేయడంలేదని తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ గోలకోటి విజయలక్ష్మి మాట్లాడుతూ పట్టణ ప్రజలు దాహార్తి తో అలమటిస్తుంటే పట్టించుకొని నేతలు పక్క మండలాలకు మున్సిపల్ ట్యాంకర్లు ద్వారా నీరు సరఫరా చేయడం దారుణం అన్నారు. కార్యక్రమంలో నాయకులు చిక్కాల సతీష్, పిండి రాజా, సుధా చిన్న, గండి స్వామి, బుజ్జి పాల్గొన్నారు.

'ప్రతిపక్షాలను అడ్డుకునేందుకే సెక్షన్ 30'

ప్రజాశక్తి-కొత్తపేట

ప్రతిపక్షాలను అడ్డుకోవడం కోసమే కుట్రపూరితంగా సెక్షన్ 30 ని ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని టిడిపి నాయకులు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జూన్ 12వ తేదీ నుండి 30 వరకు, సెక్షన్ 30 అమలు అయ్యేలా జిఒ ఇవ్వడం అప్రజాస్వామికమన్నారు. కోనసీమలో ఏ ఉద్దేశ్యంతో సెక్షన్ 30 ను అమలు చేస్తున్నారో ప్రభుత్వం తెలియజేయాలి అని అన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మొదటి విడత మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి టిడిపి కార్యక్రమం చేపట్టబోతోందన్నారు. మరో పక్క జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ద్వారా జిల్లాలో చేపట్టే పర్యటనను అడ్డుకోవాలని ఈ సెక్షన్ అమల్లోకి తెస్తున్నారు అన్నారు. జిఒ 30 అమలును నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. కార్యమక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధిముత్యాల బాబ్జి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బూసి భాస్కరరావు, కొత్తపేట మండల టిడిపి రైతు కార్యనిర్వాహక కార్యదర్శి చోడపనీడి బాబు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి దుర్గారాణి పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

మాతృవియోగంతో బాధపడుతున్న కౌన్సిలర్ బొక్కా సరస్వతి, ఇటీవల మృతి చెందిన గూనపురెడ్డి పెద్దకాపు, గొలుగురి వెంకటరామారెడ్డి కుటుంబాలను మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం పరామర్శించారు. ఆమె వెంట కౌన్సిలర్లు చిట్టూరి సతీష్, గ్రంధి శ్రీనివాసు ఉన్నారు.

చిన్నారుల కోసం 'జన్‌భాగిదారీ'

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

చిన్నారుల జీవితంలో మొదటి ఆరేళ్ల విలువైనవి కావడంతో ఈ వయసులో తెలివితేటలు వికసింప చేసుకునేందుకు అంగన్ వాడీ కేంద్రాల్లో జన్ భాగిదారీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సోమవారం గొల్లవిల్లి సచి వాలయ పరిధిలోని 4 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు ఎన్.ధనలక్ష్మి, ఎల్.సూరిలక్ష్మి, ఐ.నాగభారతి, వి.అన్నపూర్ణ పాల్గొన్నారు.

బిఎస్‌పి కేడర్ క్యాంపు సభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వచ్చే ఎన్నికల్లో బిఎస్‌పిని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా క్యాడర్ క్యాంపు సభను నిర్వహిస్తున్నామని, ఈ సభకు నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా బిఎస్‌పి ఉపాధ్యక్షుడు వాకపల్లి భీమారావు పిలుపునిచ్చారు. సోమవారం బిఎస్‌పి నియోజక వర్గ స్థాయి సమావేశం బడుగు భీమేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో సచివాలయం సెక్రటరీ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి గ్రామ శివారుణ సోమ కంపెనీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో సచివాలయం సెక్రటరీ మృతి చెదాడు. రాజమహేంద్రవరానికి చెందిన కనకగిరి సత్యరమణమూర్తి పిఠాపురం రూరల్ వెల్దుర్తి సచివాలయంలో సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నాడు. ఎప్పటిలానే సోమవారం విధులకు హాజరయ్యారు. తిరిగి ఇంటికి వెళ్తుండగా బైకు బ్రేకు పట్టేడంతో రోడ్డుపై పడిపోయాడు. తలకు బలమైన గాయమవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు

బంగారం, వెండి అపహరణ

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని మామిడాడలోని ఆదివారం శరకణం శ్రీను ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి 7.30 కాసుల బంగారు నగలు, 20 తులాల వెండి వస్తువులను చోరీ చేశారు. జగ్గంపేట ఎస్ఐ సిహెచ్.విద్యాసాగర్ తెలిపిన వివరాల మేరకు ఇంట్లో కుటుంబ సభ్యులందరూ ఆరుబయట నిద్రించారు. ఇంటి వెనుక తలుపు గుండా దొంగలు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారని శ్రీను ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్ టీం ద్వారా వేలిముద్రల సేకరించారు. ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ఆరుబయట నిద్రించేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్ఐ వెంట ఎఎస్ఐ నూకరాజు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

యువకునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - కాత్రేనికోన

కాత్రేనికోన పోలీస్ స్టేషన్‌లో ఓ యువకుడిపై పోక్సో కేసు నమోదు చేశామని ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. పోలిసుల తెలిపిన వివరాలు ప్రకారం ఉప్పలగుప్తం మండల పరిధిలోని గాడవిల్లి గ్రామానికి చెందిన యువకుడు, మరో బాలిక ఒకరిని ఒకరు ఇష్టపడ్డరు. నెల రోజుల క్రితం నడవపల్లి గ్రామానికి చెందిన బంధువులు ఇంటికి వచ్చిన సందర్భంలో గాడవిల్లి గ్రామానికి చెందిన బాలికను మయమాటలు చెప్పి బలవంతంగా తీసుకొని వెళ్ళాడని కాత్రేనికోన పోలీస్ స్టేషన్ బాలిక కుటుంబ సభ్యులు పిర్యాదు చేశారు. ఈ మేరకు యువకునిపై పోక్సో కేసు నమోదు చేశామన్నారు.

టివిని బహూకరిస్తున్న శ్రీనివాస్

ప్రభుత్వ పాఠశాలకు స్మార్ట్ టివి బహూకరణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి.మల్లవరం గ్రామానికి చెందిన యువ నాయకుడు కుడుపూడి శ్రీనివాస్ మూలపొలం గ్రామంలోని మండల ప్రజ పరిషత్ ప్రాథమిక పాఠశాలకు స్మార్ట్ టివిని బహూకరించారు. పాఠశాల హెచ్ఎం జి.సత్యనారాయణ, ఉపాధ్యాయిని కె.అనంతగౌరీలకు దీన్ని అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీనివాస్‌కు పాఠాలు చెప్పిన విశ్రాంత ఉపాధ్యాయులు రేవు నాగేశ్వరరావు, నీలపల్లి మాజీ సర్పంచ్ రేవు మల్లీశ్వరి తదితరులు శ్రీనివాస్‌ను అభినందించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ తన తండ్రి ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ చేస్తున్న సేవల స్ఫూర్తిగా తన ప్రతి పుట్టినరోజున మంచిపని చేయాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. అందులో భాగంగా టీవీని అందించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.మల్లవరం ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, స్థానిక నాయకులు దడాల హరీష్, సబ్బితి శశికుమార్, ఉండ్రు హరిబాబు, కావూరి వెంకటేశ్వర్లు, సబ్బితి రామకృష్ణ పాల్గొన్నారు.

స్త్రీ నిధి సొమ్ము నిధుల రికవరీపై దృష్టి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్త్రీ నిధి బ్యాంక్ సొమ్ము రికవరీపై అధికారులు దృష్టి సారించారు. ప్రభుత్వం స్త్రీ నిధి బ్యాంక్ ద్వారా అమలాపురం రురల్ మండలం బండారులంక క్లస్టర్ పరిధిలోని డ్వాక్రా సంఘాల సభ్యులకు అందించిన రుణాల్లో డిఆర్‌డిఎ సిసి చేతివాటం ప్రదర్శించిన విషయం తెలిసిందే. కానీ ఆ సిసి నుంచి ఒక్క పైసా కూడా రికవరీ చేయకపోవడంతో ముమ్మిడివరం పిడి కార్యాలయానికి బండారులంక క్లస్టర్ కు సంబంధించిన వివోఎలు, సిసిని పిలిపించి వారిత పీడీ మాట్లాడారు. దీంతో జూన్ 15వ తేదీ లోపు రూ.10.70 లక్షలు తిరిగి చెల్లిస్తామని రాతపూర్వకంగా హామీ ఇచ్చినట్లు తెలిసింది. దాంతో స్త్రీనిధి సొమ్ము రికవరీ పై అధికారులు దష్టి సారించారు. ఈ మేరకు సోమవారం బండారులంక విఒఎ లతో పాటు గ్రామ సంఘాల సభ్యులతో అధికారులు సమావేశమయ్యారు. నిధులు దుర్వినియోగం పై గ్రామ సమైఖ్య సభ్యులకు శ్రీనిధి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ప్రసన్న లక్ష్మీ, మేనేజర్ శ్రీనివాసరావు, ఎపియం రమణి తదితరులతో చర్చించారు. స్వాహా చేసిన శ్రీనిధి నిధులు, అధికారులు రికవరీ చేయగలరా లేదా అని పలు అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

ఉద్యోగ భద్రత కోసం వినతి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలు చేస్తూ చాలీచాలని జీతాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటుగా జీతాలు పెంచాలని ఆంధ్ర రాష్ట్ర కాంట్రాక్ట్ ఉపాధి హామీ ఉద్యోగులు కోరారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద వారు నిరసన తెలిపారు. అనంతరం స్పందనలో జెసి ఇలాక్కియాకు వారు వినతిపత్రం అందించారు. తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

జాతీయ స్థాయి నాటిక పోటీలు ప్రారంభం

ఆలోచింపజేసిన రైతే రాజు
చప్పట్లు కొట్టించిన 'నాన్న నేను వచ్చేస్తా'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడలోని దంటు కళాక్షేత్రంలో సోమవారం నుంచి గురువారం జరిగే ప్రథమ జాతీయ స్థాయి నాటికల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా యంగ్మెన్స్ హ్యాపీ క్లబ్‌లోని దంటు కళాక్షేత్రంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు దివంగత దంటు సూర్యారావు చిత్రపటానికి నిర్వాహకులు, అతిథులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాక్షేత్రంలో నిర్వహించిన సభలో పలువురు ప్రసంగించి

నానా నేను వచ్చేస్తా.. నాటికలో ఓ సన్నివేశం

నాటకపోటీల గురించి వివరించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి ముంజులూరు విశ్వేశ్వరరావు, కాకినాడ టౌన్ హాల్ అధ్యక్షుడు గొల్లకోటి సత్యనారాయణమూర్తి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెలికాని స్టాలిన్, క్లబ్ ఉపాధ్యక్షులు పివిరావు, మేడపాటి చల్లారెడ్డి, కాకినాడ సీపోర్ట్ సిఇఒ కె.మురళీధర్ మాట్లాడారు. కళా రంగంలో రాణించాలంటే, ముందుగా ప్రతి ఒక్కరూ రంగస్థలం స్టేజీలపై రాణించాలన్నారు. ప్రతి ఒక్కరు నాటికలను ప్రోత్సహించాలన్నారు. నాటికల ద్వారానే నేడు సమాజానికి సందేశాలు అందుతున్నాయనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు.

ఆలోచింపజేసిన రైతే రాజు నాటిక

ముందుగా కళాంజలి హైదరాబాద్ వారి 'రైతే రాజు' నాటికను ప్రదర్శించారు. సమాజంలో రైతులు పడుతున్న ఇబ్బందులను ఈ నాటిక ఆలోచింపజేసింది. రైతుల పడుతున్న కష్టానికి గిట్టుబాటు ధర రాక, రియల్ ఎస్టేట్‌కి పొలాలను అమ్ముకోవడం వంటివి ఆలోచింపజేశాయి. రైతులు లేకపోతే ప్రజలు ఏమైపోతారు అన్న సందేశం కన్నీరు తెప్పించింది. రైతుకు అండగా ఎప్పుడూ ఎర్రజెండా నిలబడుతుందని, రైతుల పక్షాన పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉంటుందని,రైతులను కాపాడుకోవడానికి ఎర్రజెండా చేసే తాపత్రయాన్ని పూసగుచ్చినట్లు చూపించారు. రైతు

కళాకారులను సత్కరిస్తున్న నిర్వాహకులు

లేకపోతే మనం బతకలేమన్న సందేశాన్ని రైతే రాజు నాటిక తెలియజేసింది. దీనికి కంచర్ల సూర్య ప్రకాష్ రచన చేయగా కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించారు. అనంతరం గుంటూరు వారి అమతలహరి థియేటర్ ఆర్ట్స్ 'నాన్న నేను వచ్చేస్తా' అనే నాటికను ప్రదర్శించారు దీనికి గంటి రాజేశ్వరి మూల కథ అందించగా తాళ్లభక్తుల వెంకటేశ్వరరావు నాటకీకరణ చేయగా అమతలహరి దర్శకత్వం వహించారు. కన్న కూతురుపై తండ్రి పెంచుకున్న ప్రేమ ఈ నాటికకు మూలకథ. నటులు లహరి, అమృత వర్షిణి మధ్య జరిగిన సంభాషణలు ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను నిర్వాహకులు సత్కరించారు.

యానాం వార్తలు

నేడు కనకాలపేటలో దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి - యానాం

ప్రముఖ వ్యాపారవేత్త కాటంశెట్టి వెంకట రామ్మూర్తి, యానాం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ అర్ధాని దినేష్ ఆధ్వర్యంలో స్థానిక కనకాలపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఉదయం 9 గంటలకు ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ జూన్ 19 రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోనసీమ కిమ్స్ హాస్పిటల్ వైద్యులు ఈ శిబిరంలో పాల్గొని వైద్యసేవలు అందిస్తారన్నారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

ప్రజాశక్తి - యానాం

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని, దీనికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక మెట్టకూరు ఫిషర్‌మెన్ పేటలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పిల్లలు పుస్తకాల మోసే వయసులో మూటలు మోస్తున్నారన్నారు. అతి చిన్న వయసులో మానసిక శారీరక వేధింపులకు గురవుతున్నారన్నారు. ప్రమాదకరమైన వ్యవస్థను మార్చి పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ సిబ్బంది కె.దేవిశ్రీదేవి, హెచ్.నూకరత్నం, ఎం.గీత, బి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఇంటర్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు జెసి ఇలక్కియాకి ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ కళాశాలలు ప్రారంభమై 12 రోజులైనా నేటికీ పాఠ్యపుస్తకాలను ప్రభుత్వం అందించలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలలకు వచ్చే విద్యార్థులకు గత ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రారంభించిందన్నారు. నేటి ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపివేసిందన్నారు. దీని వల్ల దూర ప్రాంత విద్యార్థులు అర్ధాకలితోనే చదువులు కొనసాగిస్తున్నారన్నారు. వెంటనే మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సౌకర్యాలైన తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. పూర్తిస్థాయిలో అధ్యాపకులను నియమించాలని కోరారు. జిల్లావ్యాప్తంగా అనుమతులు లేని ఇంటర్మీడియట్ కళాశాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి తక్షణమే వాటిని మూయించాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ కళాశాలలో అధిక ఫీజులను

జెసికి వినతిపత్రం అందిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

అరికట్టాలలన్నారు. విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, అమ్మకాలను నిరోధించాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ఎస్ఎఫ్ఐ కాకినాడ నగర ఉపాధ్యక్షులు వాసు, సహాయ కార్యదర్శి సాహిత్ తదితరులున్నారు.

నాలుగు గ్రామాల్లో భూ రీసర్వే

ప్రజాశక్తి-కోటనందూరు

మండలంలో అల్లిపూడి, కాకరాపల్లి, కెఇ.చిన్నపాలెం, ఎల్‌డి పేట గ్రామాల్లో భూ రీ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగా సోమయవారం ఎల్‌డి పేటలో గ్రామ సభ నిర్వహించామని డిప్యూటీ తహశీల్దార్ కె.కిరణ్‌కుమార్ తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు స్వాధీనంలో ఉన్న భూమికి రికార్డులో ఉన్న భూమికి వ్యత్యాసం ఏమైనా వస్తే సరి చేసుకునేందు రీసర్వే మంచి అవకాశం అన్నారు. భూ రికార్డులను ఆధార్ కార్డు లింక్ చేయడం వల్ల రాష్ట్రంలో ఎక్కడున్నా భూమి రికార్డును తనిఖీ చేసుకోవచ్చన్నారు. కెఇ.చిన్నయ్యపాలెంలో భూ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో రీసర్వేకు ఆటంకాలు కలుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి జి.అరుణ్‌కుమార్, సర్వేయర్, విఆర్ఒ పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అమలు కోసం వినతి

ప్రజాశక్తి - పిఠాపురం

ఎంఎల్ఎకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రజక వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం 150 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇచ్చేందుకు జారీ చేసిన జిఒను అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సోమ వారం స్థానిక ఎంఎల్ఎ పెండెం దొరబాబుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి రాజు మాట్లాడారు. లాండ్రీ షాపులకు, దోబీగాట్‌లకు 150 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జిఒ జారీ చేసిందన్నారు. నియోజకవర్గంలో ఈ జిఒను తక్షణం అమలు చేసేలా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకునేల చూడాలని ఎంఎల్ఎను కోరారు. రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రజక సంఘం నాయకులు కె.నాగేశ్వరరావు, ఎస్.రాజేష్, పొన్నాడ సూర్యనారాయణ, కొడమంచిలి అప్పన్న, సత్తిబాబు, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో చిల్డ్రన్స్ క్లబ్ విద్యార్థులకు మెడల్స్

ప్రజాశక్తి -పెద్దాపురం

పతకాలు సాధించిన విద్యార్థులు

పెద్దాపురం చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 34 రోజులు పాటు జరిగిన సమ్మర్ క్యాంపులో కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులు విశాఖపట్నంలో జరిగిన అమరపిని శ్రీనివాసరావు మెమోరియల్ 2వ నేషనల్ కరాటే ఓపెన్ ఛాంపియన్ షిప్- 2023లో పాల్గొని పలు పతకాలు సాధించారని క్లబ్ గౌరవాధ్యక్షులు బుద్ధా శ్రీనివాస్, అధ్యక్ష, కార్యదర్శులు కూనిరెడ్డి అరుణ, రొంగల అరుణ్ కుమార్ తెలిపారు. శిక్షణ పొందిన 11 మంది విద్యార్థులు ఈ కరాటే పోటీల్లో పాల్గొనగా 11 మంది విశేష ప్రతిభతో మెడల్స్ సాధించారన్నారు. వీరిలో ఇద్దరు బంగారు, ముగ్గురు రజిత, ఐదుగురు కాంస్య పతకాలు సాధించారన్నారు. అండర్-8 బాలికల విభాగంలో డి.నిఖిల బంగారు పతకం, అండర్-14 విభాగంలో చైతన్యశ్రీ కాంస్యం, అండర్-12 విభాగంలో వై.సూర్యకళ కాంస్య పతకం, అండర్-13 విభాగంలో దాకమిని కాంస్య పతకం, దీక్షిత రజిత పతకం సాధించారన్నారు. అండర్ -8 బాలుర విభాగంలో పూర్ణ భాస్కర్ కాంస్య, అండర్-12 విభాగంలో లోకేష్ రజతం, అండర్-13లో సాయిసందీప్ రజతం, అండర్-14 యోగేశ్వర్ బంగారు పతకం, అండర్-15లో ప్రశాంత్ కాంస్య పతకం, సాకిర్ నాలుగవ స్థానం సాధించారన్నారు.

శ్వేతపత్రం విడుదల చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

చారిత్రాత్మక హితకారిణి సమాజం ఆధీనంలో ఉన్న విద్యా సంస్థలు, హాస్టల్ ద్వారా అనేక మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరారని హితకారిణి సమాజం మాజీ చైర్మన్ డాక్టర్ యాళ్ల ప్రదీప్ అన్నారు. అయితే యుగపురుషులు కందుకూరి వీరేశలింగం పంతులు ఆశయాలకు అనుగుణంగా నడవాల్సిన ఆ సంస్థలు ప్రస్తుతం నష్టాలు, కష్టాల బాటలో పయనించడం తమకు ఆవేదన కలిగిస్తోందన్నారు. స్థానిక తిలక్ రోడ్డులోని రాజమహేంద్రవరం సిటీ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణమే రూ. 43 లక్షల నష్టంపై ప్రస్తుత పాలక మండలి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవీవరప్రసాద్, తెలుగు యువత రాజమహేంద్రవరం పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు చింతపల్లి నాని, నగర తెలుగు యువత అధ్యక్షులు ఉర్లంకల లోకేష్, టిఎన్ఎస్ఎఫ్ రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు సాయి దీపక్, ముసిని బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రహణం మొర్రికి ఉచిత శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల, జిజిహెచ్ సంయుక్తంగా మిషన్ స్మైల్ సంస్థ, ముత్తూట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జులై 1 నుంచి 4వ తేదీ వరకు ఉచితంగా గ్రహణం మొర్రి (చీలిక పెదవి, చీలిక అంగిలి) శస్త్రచికిత్సల శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ కృతికాశుక్లా ఒక ప్రకటనలో తెలిపారు. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన వైద్యులు ఈ శస్త్రచికిత్సలు నిర్వహించనున్నారన్నారు. జిజిహెచ్ ప్లాస్టిక్ సర్జరీ విభాగంలో జులై 1న రోగులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారనానరు. జులై 2 నుంచి 4 వరకు శస్త్రచికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రహణం మొర్రి పిల్లలు, వారి తల్లిదండ్రులకు ప్రయాణ ఖర్చులు, ఆహార సదుపాయాలను ఉచితంగా కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక శిబిరం ద్వారా లబ్ధి పొందాలనుకునే వారు 99853 20492, 99127 08690 నంబర్లకు ఫోన్‌చేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు.

బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

తొండంగి మండలం ముసలయ్యపేట వద్ద రాంగ్ రూట్లో ట్రాక్టర్ నడిపి ముగ్గురు యువకులకు కారణమైన ట్రాక్టర్ డ్రైవర్‌ను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని తెలుగు జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం ఎస్‌పికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తొండంగి పోలీస్ స్టేషన్‌లో ఎఎస్ఐ, కానిస్టేబుల్ శ్రీనివాసులు కేసును తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. దీనిపై ఎస్‌పి స్పందించారు. నిందితునికి శిక్ష పడేలా చేస్తామన్నారు.

సామర్లకోట చేరుకున్న ఈ-ఆటోలు

సామర్లకోట రూరల్ + క్లీన్ ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా పర్యవరణం పరిరక్షణకు, కాలుష్య నివారణకు సంబంధించి సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో చెత్తను తొలగించడానికి 9 ఈ - ఆటోలు మున్సిపాలిటీకి చేరాయి. మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అర్నివాస్, మున్సిపల్ ఇఇలు వీటిని సోమవారం పరిశీలించారు. కమిషనర్ రామారావు మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను వేర్వేరుగా ఈ ఆటోల ద్వారా సేకరిస్మాన్నారు. విద్యుత్ ఛార్జింగ్ ఆధారంగా నడిచే ఈ- ఆటోలకు ఛార్జింగ్ పాయింట్స్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు.

అర్చకులు వసతి గృహాలకు భూమిపూజ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో రూ.75 లక్షల అంచనాతో నిర్మిస్తున్న అర్చకులు వసతి గృహాలు సముదాయానికి సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ భూమిపూజ చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో ఇటీవల పూర్తిచేసుకున్న పలు అభివృద్ధిపనులను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కొత్తగా వేసిన రంగులను, శాలహారం పనులను, ప్రసాదం తయారీ భవనాన్ని పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు.

సైనికుల్లా పనిచేయాలి : బోళ్ల

ప్రజాశక్తి-రాజోలు

ఎన్నికలు ఎప్పుడొచ్చినా టిడిపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ల వెంకట రమణాన్నారు. సోమవారం రాజోలు లో తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో నమూనాలో ఒక భాగం మాత్రమే అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 నుంచి 2023 వరకూ విద్యుత్ ఛార్జీలను వివిధ రూపాల్లో పెంచి వినియోగదారుల నెత్తిమీద అధిక భారం మోపిందన్నారు. కరెంట్ బిల్లుల పెంపుపై వైసిపి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని విమర్శించారు. ప్రజలపై మోపుతున్న భారాన్ని తగ్గించేందుకు త్వరలోనే ఉద్యమం చేపడతామన్నారు.

మణిపూర్‌లో శాంతి కోసం చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన, హింసాత్మక సంఘటనను తమను చాలా ఆందోళనకు గురిచేస్తున్నాయని రాజమహేంద్రవరం క్రైస్తవ సంఘాల జెఏసి నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో క్రైస్తవ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ రెవరెండ్ గెడ్డం నెల్సన్ బాబు, ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ మావుళ్ల రమేష్ కుమార్, రెవరెండ్ ఆర్థర్ ప్రసాద్ తదితరులు మాట్లాడారు. మణిపూర్ రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జెఏసి నాయకులు జి.మార్టిన్ శాంతకుమార్, శామ్యూల్, శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు 125వ జయంతి ముగింపు ఉత్సవం జూలై 4న ఘనంగా నిర్వహించాలని కోరుతూ జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు జిల్లా కలెక్టర్ కె.మాధవీలతకు సోమవారం కలెక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో జెసి ఎన్. తేజ్ భరత్ కు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పడాల మాట్లాడుతూ గత జూలై 4వ తేదీన ఆజాదీ కా అమత మహోత్సవంలో భాగంగా అల్లూరి 125వ జయంతి రాజమహేంద్రవరం గోదావరి గట్టున జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఏర్పాటు చేసిన అల్లూరి నిలువెత్తు విగ్రహం వద్ద ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహించారని ఆయన జెసికు గుర్తుచేశారు. ఈ సంవత్సరం జూలై 4న అల్లూరి 125వ జయంతి ముగింపు ఉత్సవం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ ముగింపు ఉత్సవాల్లో తెలంగాణలోని హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధిగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి -కరప

కరప మండల కోరుపల్లి గ్రామానికి చెందిన వాలంటరీ మృతి చెందగా వారి కుటుంబానికి సిఎం సహాయ నిధిని నుంచి మంజూరైన చెక్కును ఎంఎల్ఎ కన్నబాబు అందించారు. సోమవారం కాకినాడ, రమణయ్య పేట, వైద్యనగర్ క్యాంపు కార్యాలయంలో వాలంటీర్ వెలుగుబంట్ల మాణిక్యం భర్త శ్రీనివాస్, తండ్రి రెడ్డి నారాయణరావుకు రూ.5.లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.నాగేశ్వరరావు, వైసిపి నాయకులు, ఎంపిటిసి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, సమిశ్రగూడెం గ్రామం, డి.నెం.1-48, కాపురస్తులు, **మల్లాడి దుర్గా ప్రసాద్, తండ్రి: పెద్ద వీర్రాజు** అను నాయొక్క **పాస్‌పోర్టు నెం.P9978362** ది.01.06.2023న సమిశ్రగూడెంలో జిరాక్స్ కోసం వెళ్ళగా అక్కడ నా యొక్క పాస్ పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

మల్లాడి దుర్గా ప్రసాద్, తండ్రి: పెద్ద వీర్రాజు
ఫోన్: 9390362639

సర్టిఫికెట్స్ పడి పోయినవి

ది.11-06-2023న కలిదిండి తేజస్ వర్మ, తండ్రి: గోపాల కృష్ణంరాజు, ముమ్మిడివరం మండలం, చిప్పల పాలెం, నగర పంచాయితికి చెందిన నేను 2003-2004లో 10వ తరగతి, 2004-2006లో ఇంటర్మీడియట్ మరియు 2011-2012లో ఇంజనీరింగ్ ఈసీఈ పూర్తి చేసియున్నను. ఇటీవల నా ఒరిజినల్ మార్కు లిస్టులను మరియు టి.సి. (ట్రాన్స్‌ఫర్) సర్టిఫికేట్స్ జిరాక్స్ నిమిత్తము బైక్ పై ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్ మరియు బి.టెక్ (ఇంజినీరింగ్) మార్కు లిస్టులతో పాటు ఒరిజినల్ టి.సి. సర్టిఫికేట్స్ పడిపోయినవి. వెంటనే మార్కుల లిస్టులు మరియు టి.సి. కోసం వెతకగా దొరకలేదు. నా మార్కుల లిస్టులు మరియు టి.సి. ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసినవారికి తగు పారితోషికం ఇవ్వబడును.

కలిదిండి తేజస్ వర్మ
తండ్రి: గోపాల కృష్ణంరాజు, డో.నెం.16-70, చిప్పలపాలెం, ముమ్మిడివరం మండలం, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా. సెల్ నెం.98495 56850

మహారాజశ్రీ 1వ అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి (MACT) ఏలూరు వారి కోర్టులో
O.P. 870/2019

Between:
పైనా మోషేకుమార్ -పిటీషనరు
మరియు
కర్రి రాంబాబు @ రాము, వగైరాలు -రెస్పాండెంట్లు

R-1: కర్రి రాంబాబు @ రాము, తండ్రి పేరు: వెంకట్రావు @ సత్యనారాయణ, కారు డ్రైవర్, AP 37-B-2662, సత్యం రైస్ షాపు ఎదురుగా, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు గ్రంధములో 1వ రెస్పాండెంటుకు తమ కోర్టు ద్వారా పంపించిన సమన్లు అవి తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వులు ప్రకారము **ది. 03-7-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నచో తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

ఏలూరు 08-6-23
పి.రంగారావు
పిటిషనరు తరపు అడ్వకేటు

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.No. 41/2018

Between:
Smt. Desiraju Indhira alias Indraganti Indhira, W/o. RAmachandra Murthy, Hindu, Age 52 Years, Vanapalli (PO), Kothapeta Mandal, Dr.B.R.A.Konaseema of Kothapeta DMC. ...*Appellant*
AND
Sri Vissapragada Kusha Kumar and Others ...*Respondents*

2nd Respondent:
Sri Sathi Veera Raghava Reddy, S/o. Ganireddy, Hindu, Age 70 Years, Cultivation, D.No. 3-4, Polamuru (PO), Anaparthi Mandal, E.G.Dist.

పై నెంబరు అప్పీలులో 2వ రెస్పాండెంటుకు అప్పీలు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు **ది.23-06-2023 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున 2వ రెస్పాండెంటు వాయిదాకు ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపరచవలయును.** లేని ఎడల 2వ రెస్పాండెంటు పరోక్షమున తీర్మానించబడును.

వంక రామకృష్ణ విద్యాశంకరం
అమలాపురం, 10-6-23.
అప్పీలెంటు ప్లీడరు, అమలాపురం.

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S.No. 3/2023

Between:
Sri Pachigolla China Rama Swamy, S/o. Janardhana Rao, Hindu, Age 45 Years, Income Tax Practitiioner, Devangula St, Amalapuram (PO), Dr.B.R.A.Konaseema Dist. ...*Appellant*
AND
Sri Arigela Vara Lakshmi and Others ...*Respondents*

4th Respondent:
Smt. Bandaru Kalyani, W/o. Bhairava Kumar, Hindu, Age 39 Years, House Wife, Nadipudi (PO), Amalapuram Mandal, Dr.B.R.A.Konaseema Dist.

పై నెంబరు అప్పీలులో 4వ రెస్పాండెంటుకు అప్పీలు నోటీసులు పేపరు ప్రకటన ద్వారా అమలుకు **ది.03-07-2023 సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున 4వ రెస్పాండెంటు వాయిదాకు ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయతు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియపరచవలయును.** లేని ఎడల 4వ రెస్పాండెంటు పరోక్షమున తీర్మానించబడును.

వంక రామకృష్ణ విద్యాశంకరం
అమలాపురం, 10-6-23.
అప్పీలెంటు ప్లీడరు, అమలాపురం.

వేలం ప్రకటన
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
F.D.I.A.No. 271/2015
O.S.No. 101/2015

పిటీషనర్లు (వాద్లు): శ్రీమతి వామిశెట్టి లింగమణి వగైరా
Vs
రెస్పాండెంట్లు (ప్రతివాద్లు): శ్రీ వామిశెట్టి నాగన్న వగైరాలు

ఇందుమూలముగా యావన్మందికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా..! ఈ నెంబరు ఫైనల్ డిక్రీలో పిటీసనర్లు అయిన శ్రీమతి వామిశెటి లింగమణి వగైరాలు, ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పంపకం చేయమని పై నెంబరు పార్టీషను దావా రెస్పాండెంట్లు అయిన వామిశెట్టి నాగన్న వగైరాలపై వేసి, డిక్రీ పొంది, దరిమిలా ఆస్థిని పంపకం చేయమని పై నెంబరు ఫైనల్ డిక్రీ దాఖలు చేసినారు. సదరు ఆస్థి పంపకమునకు వీలుకానందున **ది.24-06-2023 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు షెడ్యూలు దాఖలా ఆస్తివున్న త్యాజంపూడి గ్రామములో బహిరంగ వేలం వేయబడును.** కావున ఆసక్తి వున్నవారు సదరు వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, అనంతపల్లి సబ్ రిజిస్ట్రీలో చేరిన త్యాజంపూడి గ్రామం తాలూకు 298 చ॥గ॥ స్థలం, అందలి డో.నెం.1-211రు గల డాబా ఇంటికి హద్దులు:
తూర్పు: వీధి. *దక్షిణం:* కుచ్చు అప్పల నర్సమ్మ గారి ఇల్లు, స్థలం. *పడమర:* కొమ్మిరెడ్డి సత్తిబాబు గారి స్థలం. *ఉత్తరం:* కోడ్సు సూర్యచంద్రం గారి ఇల్లు, స్థలం. ఈ హద్దుల మధ్య 298 చ॥గ॥ స్థలం అందలి డాబా ఇల్లు, యావత్తు ఈజిమెంటు హక్కులతో సహా.

పాట ప్రారంభ విలువ : రూ.12,13,840/-
వేలం తేదీ : 24-06-2023

కె.వి.వి. హరిమోహన్
కొవ్వూరు, 06-06-23.
అడ్వకేట్ / కమీషనరు, కొవ్వూరు. సెల్: 91600 61613

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189